## క్లుప్తంగా

### త్రైక్వాండో జాతీయ పోటీలకు లక్ష్మీ ప్రసూన



లక్ష్మీ ప్రసూన

అమలాపురం టౌన్: స్థానిక ఏఎస్ఎన్ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో ఏడాది చదువుతున్న బి.లక్ష్మీ ప్రసూన త్రైక్వాండో జాతీయ పోటీలకు ఎంపికైందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఏవీఎస్ మహాలక్ష్మి తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్ 28న నెల్లూరులో జరిగిన ఏపీ కప్ త్రైక్వాండో చాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటి ఈ పోటీలకు ఎంపికైనట్లు సంబంధిత స్పోర్ట్స్ కమిటీ నుంచి బుధవారం సమాచారం వచ్చిందని పేర్కొన్నారు. ఈనెల 26న కేరళలో జరిగే జాతీయ త్రైక్వాండో పోటీల్లో ప్రసూన పాల్గొననుంది.

### కళ్యాణదుర్గకు లక్ష చామంతి పూజ



లక్ష చామంతుల నడుమ కళ్యాణదుర్గమ్మ

అమలాపురం టౌన్: స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని కళ్యాణ దుర్గమ్మ ఆలయంలో గురువారం లక్ష చామంతి పూజ నిర్వహించారు. కాలనీకి చెందిన కడలి తాతారావు దంపతుల చేతల మీదుగా ఈ పూజ జరిగింది.

### గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు



గంజాయితో పట్టుబడ్డ శ్రీనివాసరావుతో ఎస్సై సురేష్‌బాబు తదితరులు

ముమ్మిడివరం: హైదరాబాద్ గంజాయి తరలించేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అమలాపురానికి చెందిన కొల్లిపర శ్రీనివాసరావు, షబ్బర్, అన్వర్ ముగ్గురు కలిసి ఒరిస్సా బోర్డర్ నుంచి గంజాయిని కొనుగోలు చేశారు. ఈ గంజాయిని హైదరాబాద్‌లో ఉన్న అహ్మద్‌కు చేరవేసే యత్నంలో శ్రీనివాసరావు స్థానిక పెద్ద వంతెన వద్ద గల ఖాళీ స్థలంలో ఉండి సబ్బర్, అన్వర్ కోసం ఎదురు చూస్తుండగా గురువారం పోలీసులు పట్టుకున్నారు. అన్వర్, షబ్బర్, అహ్మద్‌లు పరారీలో ఉన్నారు. శ్రీనివాసరావును కోర్టుకు హాజరు పర్చినట్లు ఎస్సై కె.సురేష్ బాబు తెలిపారు.

### దుస్తుల కొనుగోలుకు నగదు జమ

యానాం: సంక్రాంతిని పురస్కరించుకుని యానాంలోని ఎస్సీ, ఎస్టీల దుస్తుల కొనుగోలుకు ఆదిద్రావిడశాఖ ద్వారా రూ.500 చొప్పున లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్లలో జమ చేశారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 2,099 రేషన్‌కార్డులకు మొత్తం 5,642 లబ్ధిదారులకు మొత్తం రూ.28.21 లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు ఆదిద్రావిడ సెక్రటరీ ఎస్.అశోకన్ ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.

### చిన్నారులకు దళిత నాయకుల పరామర్శ



కిమ్స్‌లో చిన్నారిని పరామర్శిస్తున్న దళిత నాయకులు

ఉప్పలగుప్తం: గొల్లవిల్లి విజ్డమ్ స్కూల్‌లో బుధవారం జరిగిన ప్రమాదంలో గాయాపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురు చిన్నారులను గురువారం దళిత నాయకులు పరామర్శించారు. అనంతరం అయినవిల్లి జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, దళిత నాయకులు ఇసుకపట్ల రఘుబాబు, జంగా బాబూరావు, గిడ్ల వెంకటేశ్వరరావు, రాంబాబు, బాలరాజు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ను కలసి చిన్నారులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే బాధిత చిన్నారుల కుటుంబాలు దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యవసాయ కూలీలని వారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించి, అన్నివిధాలా ఆదుకోవాలని కోరారు. అందుకు కలెక్టర్ శుక్లా సానుకూలంగా స్పందించడంతో ఆయనకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



చెయ్యేరు శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో సంక్రాంతి సంబరాలను ప్రారంభిస్తున్న డీఎస్పీ మాధవరెడ్డి



సంక్రాంతి పాటలతో నృత్యం చేస్తున్న విద్యార్థినులు



సంప్రదాయంగా కోడి పందేలు నిర్వహిస్తున్న దృశ్యం

# సంప్రదాయం ఉట్టిపడేలా సంబరాలు

- ఉత్సాహంగా సంక్రాంతి వేడుకలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు
- సందడి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు

కాట్రేనికోన: మండలంలోని చెయ్యేరు శ్రీనివాస ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సంక్రాంతి సంబరాలను గురువారం డీఎస్పీ వై.మాధవరెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు, విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణతో సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలికారు. పలు రకాల వంటలు చేశారు. కళాశాల కరస్పాండెంట్ డీవీఎస్ఎన్ వర్మతో కలిసి డీఎస్పీ మాధవరెడ్డి భోగి మంటను వెలిగించారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నంరాజు, సీఐ జానకిరామ్, ఎస్సై టి.శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

**నగర పంచాయతీలో..**

ముమ్మిడివరం: నగర పంచాయతీలో చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం కార్యాలయ సిబ్బంది, నగర ప్రముఖులు సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. రంగవల్లుల మధ్య గొబ్బెమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలికారు. కమిషనర్ జి.లోవరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు పెన్మత్స చిట్టిరాజు, వేగిరాతు రాజబాబు, వైస్ చైర్మన్లు రెడ్డి హేమ సుందరి, వేటుకూరి బోసు రాజు, కౌన్సిలర్లు, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**అమలాపురంలో..**

అమలాపురం టౌన్: స్థానిక సర్ సీవీ రామన్ స్కూలులో సంక్రాంతి సంబరాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి ముఖ్య అతిథిగా పాల్గొని సంబరాలను వీక్షించారు. స్కూలు డైరెక్టర్ రవణం వేణుగోపాలరావు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు పీవీఎస్ఎస్ పర్యవేక్షణలో ఈ సంబరాలు జరిగాయి.



కార్యక్రమంలో భాగంగా ఎడ్లబండిపై వెళ్తున్న ఎంపీ అనురాధ, అధికారులు



బీవీసీలో సంక్రాంతి సందడి

**భట్లపాలెం బీవీసీ కళాశాలలో..**

అమలాపురం రూరల్: భట్లపాలెం బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలల్లో సంప్రదాయబద్ధంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. గరగనృత్యాలు, గారడీ విన్యాలు, డీజే మ్యూజిక్‌తో యువత సందడి చేశారు. మహిళల తీన్మార్, శక్తి వేషాలు అలరించాయి. కళాశాల సెక్రటరీ బోనం కనకయ్య భోగి మంట వెలిగించి సంక్రాతి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు ప్రిన్సిపాల్ రామారావు, ఏవో కృష్ణారావు తదితరులు బహుమతులు అందించారు.



నగర పంచాయతీలో ఆకట్టుకున్న సంక్రాంతి సంబరాలు

**పైడాలో..**

తాళ్లరేవు: పటవల పైడా ఇంజనీరింగ్ కళాశాలలో పైడా క్రాంతి పేరిట నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు అమలాపురం ఎంపీ చింతా అనురాధ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం భోగి మంట వెలిగించి విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనా గ్రామాలను సందర్శించారు. అనంతరం ఎడ్ల బండిపై తిరుగుతూ సందడి చేసారు. సంక్రాంతి సంబరాలను భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన పైడా యాజమన్యాన్ని అభినందించారు. ఏఎస్పీ పి.శ్రీనివాస్, జెడ్పీ సీఈవో ఎస్‌వీవీ సత్యనారాయణ, పైడా సంస్థల చైర్మన్ పైడా సత్యప్రసాద్, కార్యదర్శి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

### దండ.. దశ సహస్రం



500 అడుగుల భోగి పిడకల దండతో విశ్రాంత ఉపాధ్యాయుడు విశ్వనాథరాజు, శ్రీరామ సత్య, చిన్నారులు

అమలాపురం రూరల్: వేడుక వేయి విధాలంటారు. అదే సామెత ఈ పది వేల పిడకలతో 500 అడుగుల దండను భోగి మంటలో వేసేందుకు తయారు చేశారు మండలంలోని సమనస పరిధి రంగాపురానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు భూపతిరాజు విశ్వనాథరాజు కుటుంబీకులు. ఆయన కోడలు శ్రీరామ సత్య, ఆమె చిన్నారులు మౌక్తిక, కార్తీక దేశీయ ఆవు పేడతో పిడకలు వేసి ఈ దండను సిద్ధం చేశారు. గతంతో ఆమె 2018లో 400 అడుగులు, దండ తయారు చేశారు. శనివారం విద్యార్థులతో ఈ దండను ఊరేగించి పూజల అనంతరం భోగిమంటలో వేయనున్నట్టు ఆమె గురువారం తెలిపారు.

# ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు వివేకానంద

- కలెక్టర్ హిమాన్షు శుక్లా
- క్లస్టర్ పరిధిలో ఘనంగా నివాళులు
- పాల్గొన్న నాయకులు, అధికారులు

అమలాపురం రూరల్: స్వామి వివేకానంద వేదాంత, యోగ తత్త్వశాస్త్రాలలో సమాజంపై అత్యంత ప్రభావం కలిగిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడని కలెక్టర్ హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. గురువారం స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలోనే ప్రముఖ వ్యక్తి వివేకానం దుడని, తన బోధనలతో ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది యువకులను ఉత్తేజపరిచారన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో సీహెచ్ సత్తిబాబు, డీఈవో ఎన్వి రవిసాగర్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ పి.జ్యోతిలక్ష్మీదేవి, కలెక్టరేట్ పరిపాలనాధికారి కాశీ విశ్వేశ్వరరావు, సెక్షన్ సూపరింటెండెంట్ పీవీ రమణకుమారి తదితరులు పాల్గొన్నారు.

**ఉత్సాహంగా 2కే రన్**

అమలాపురం రూరల్: మంచు కురిసే వేళలో స్వామి వివేకానంద స్ఫూర్తితో యంగ్ ఇండియా, బీజేవైఎం కోనసీమ జిల్లా అధ్యక్షుడు కటికిరెడ్డి గంగాధరం ఆధ్వర్యంలో అమలాపురంలో 2కె రన్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీకురుమెల్లి వెంకటేశ్వరరావు, విశ్రాంత పీడీ రంకిరెడ్డి విశ్వనాథ్ ప్రారంభించారు. యువతీ, యువకులు చాలా ఉత్సాహంగా నందానంద వివేకానంద అంటూ నినాదాలు చేస్తూ పరుగులు తీస్తూ ఏరియా హాస్పిటల్ మీదుగా ఎర్ర వంతెన వద్ద వున్న వివేకానందుడి విగ్రహం వద్దకు చేరుకున్నారు. బీజేపీ సీనియర్ నాయకులు ఆర్‌వీ నాయుడు మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవిత సందేశాన్ని అందరూ చదవాలని, ఆయన సందేశం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా కాకినాడ జిల్లా ఇన్‌చార్జి జయప్రకాష్ నారాయణ, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండేటి ఈశ్వర్ గౌడ్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కోటిపల్లి దామోదర్, జిల్లా యువ మోర్చా ట్రెజరర్ కేసినగుత్తి లక్ష్మీనారాయణ, టౌన్ యువ మోర్చా అధ్యక్షుడు నందూరి శ్రీరామ్, కొత్తపేట యువమోర్చా అధ్యక్షుడు కిరణ్, రూరల్ మండల యువమోర్చా ప్రధాన కార్యదర్శి శివాజీ, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాని కార్యదర్శి వేగి వెంకటేశ్వరరావు, రమేష్, కౌశిక్, బందారు శిరీష తదితర యువతీ యువకులు పాల్గొన్నారు.



స్వామి వివేకానంద చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా



అనాథలకు వస్త్రదానం చేస్తున్న యోగాశ్రమం నిర్వాహకుడు డాక్టర్ శ్రీనివాస్

ముమ్మిడివరం: మండలంలోని పల్లవారిపాలెంలో వివేకానంద వారధి వద్దగల స్వామి వివేకానంద విగ్రహానికి ప్రముఖ్య వైద్యులు గోదశి గంగరాజు, బి.రాఘవేంద్రరావు గురువారం నివాళులర్పించారు. యువత స్వామి వివేకానంద బాటలో పయనించాలన్నారు. మహిళలకు ముగ్గులపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కొప్పిశెట్టి కృష్ణమూర్తి, గోదశి నాగేశ్వరరావు, కోన చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



అమలాపురంలో ర్యాలీలో పాల్గొన్న యువమోర్చా నాయకులు





స్వామి వివేకానంద చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

**అనాథలకు వస్త్ర దానం**

అమలాపురం టౌన్: వివేకానందుని జయంతి సందర్భంగా స్వామి వివేకానంద యోగాశ్రమం ఆధ్వర్యంలో పట్టణంలోని అనాథలకు గురువారం వస్త్ర దానం చేశారు. యోగాశ్రమ గురువు, ఆయుర్వేదం, ఫిజియోథెరపీ డాక్టర్ శ్రీనివాస్ అనాథలకు తొలుత భోజనాలు పెట్టి వారికి వస్త్ర దానం చేశారు.

**బీవీసీలో యువజనోత్సవాలు**

అల్లవరం: ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వామి వివేకానంద జన్మదినాన్ని గురువారం నిర్వహించారు. స్వామి వివేకానంద చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యక్తిత్వ పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచినవారికి బహుమతులు అందించారు. డీన్ టీవీ జనార్ధనరావు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.



స్వామివివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్‌పీఓ మునిస్వామి తదితరులు

**యానాంలో..**

యానాం: స్థానిక నెహ్రూ యువకేంద్రం యానాం శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటీఐలో వివేకానంద జయంతిని నిర్వహించారు. ముందుగా వివేకానంద చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి టి.గోపి మాట్లాడుతూ జనవరి 12 నుంచి 19 వరకు యానాంలో యువజన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కర్ణాటకలోని ధార్వాడలో జరుగుతున్న జాతీయ యువజనోత్సవాల్లో ప్రధాని నరేంద్రమోడీ యువతను ఉద్దేశించి ప్రసంగించిన కార్యక్రమాన్ని ప్రత్యక్షప్రసారం ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ప్రిన్సిపల్ సెంథిల్‌వీరన్, మదర్‌థెరిస్సా నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ రీజినల్ కో ఆర్డినేటర్ సీహెచ్ కృష్ణసుధాకర్, వలంటీర్లు పాల్గొన్నారు.

**ఆర్‌పీఓ నివాళులు**

స్వామివివేకానంద జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక ఫెర్రీరోడ్డులోని ఆయన విగ్రహానికి ఆర్‌పీఓ మునిస్వామి, ఇన్‌చార్జి మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, సీఐ శివగణేష్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పీఆర్‌పీ కొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### కోడిపందేలు నిర్వహిస్తే కేసులు

అంబాజీపేట: సంక్రాంతి పేరుతో కోడిపందేలు నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఎల్.జోసఫ్, ఎంపీడీఓ ఐ.రత్నంరాజు, ఎస్సై ఎ.చైతన్యకుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెవెన్యూ, సచివాలయ సిబ్బందితో వారు గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో కోడిపందేలు, పేకాట, గుండాట, బెల్టుషాపులు తదితర అసాంఘిక కార్యక్రమాలపై నిషేధం ఉందని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 16న జగ్గన్నతోటలో ప్రభల తీర్థం ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రభల తీర్థంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తీర్థంలో ఎటువంటి ఫ్లెక్సీలు కనిపించినా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో ఈఓ పీఆర్డీ బి.మమత, ఆర్ఐ ఇబ్రహీం, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు, మహిళా పోలీసులు, వెటర్నరీ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### లక్ష్మీనరసింహుని సన్నిధిలో విప్ సామినేని

సఖినేటిపల్లి: అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను కుటుంబ సమేతంగా గురువారం సందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు అర్చకులు, సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. పూజల అనంతరం వారిని అర్చకులు ఆశీర్వదించారు. స్వామి వారి చిత్రపటం, ప్రసాదాన్ని అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ అందజేశారు.

### హోప్ ఐలాండ్ వాసులకు విద్య, వైద్య సదుపాయాలు కల్పించండి



హోప్‌ఐలాండ్‌లో నివసిస్తున్న ప్రజల సంక్షేమంపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

కాకినాడ సిటీ: తాళ్లరేవు మండలం చిన్నబొడ్డు వెంకటాయపాలెం గ్రామ పరిధిలో ఉన్న హోప్ ఐలాండ్లో నివసిస్తున్న ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు పూర్తి స్థాయిలో విద్య, వైద్య సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లా పరిధిలో ఉన్న హోప్ ఐలాండ్‌లో నివసిస్తున్న ప్రజల జీవన స్థితిగతులు, అక్కడ ఉన్న వసతులు, ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియమించిన రెవెన్యూ, విద్య, వైద్య, తాగునీరు, విద్యుత్, మత్స్య, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖల అధికారులతో కూడిన బృందం హోప్ ఐలాండ్‌ను సందర్శించి సమగ్ర నివేదికను సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఆయా శాఖల అధికారులతో కలిసి హోప్ ఐలాండ్ అభివృద్ధి, సంక్షేమానికి తీసుకోవల్సిన చర్యలపై సమీక్షించారు.

కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ హోప్ ఐలాండ్‌లో నివసిస్తున్న ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అందించడంతో పాటు విద్య, వైద్య, తాగునీరు ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యాశాఖకు సంబంధించి ఒక విద్యా వలంటీర్‌ను వైద్య, ఆరోగ్యశాఖ నుంచి ఆశా వర్కర్, మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి అంగన్‌వాడీ సేవలు తదితరాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం హోప్ ఐలాండ్‌లో 70 కుటుంబాలు, సుమారుగా 169 మంది ప్రజలు నివసిస్తున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా వివరించారు. అదే విధంగా ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణ, అధికారుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ఒక బోటు నిర్వహణకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశించారు.

### ప్రతి ధాన్యపు గింజా కొనుగోలు చేయాలి

అల్లవరం: ధాన్యం కొనుగోళ్లలో ఉన్న ఇబ్బందులను తొలగించి, ఖరీఫ్‌లో పండించిన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని ఉప్పలగుప్తం, అయినవిల్లి మండలాల రైతులు ఏపీ అగ్రికల్చర్ మిషన్ సభ్యులు జున్నూరి రామారావుకు డి.రావులపాలెంలోని ఆయన నివాసంలో గురువారం కలసి విన్నవించారు. జిల్లా ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తయినందున ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నిలిపివేశారని ఈ రెండు మండలాల రైతులు రామారావును కలసి విన్నవించారు. దీనిపై స్పందించిన రాష్ట్ర అగ్రిమిషన్ సభ్యులు రామారావు పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారితో ఫోన్లో మాట్లాడారు. రైతులు వద్ద ఉన్న ప్రతి గింజా కొనుగోలు చేయాలని, రైతులకు ఏలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోవాలని రామారావు కోరారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని పౌర సరఫరాల జిల్లా అధికారి హామీ ఇచ్చారని రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ జిల్లా డైరెక్టర్ జిన్నూరి వెంకటేశ్వరరావు, శిరంగు సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

### కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు



జార్జిపేటలో కోడిపందాల బరుల టెంట్లను తొలగిస్తున్న కోరంగి పోలీసులు

తాళ్లరేవు: సంక్రాంతి సందర్భంగా కోడిపందేలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని కాకినాడ రూరల్ సీఐ కె.శ్రీనివాస్ హెచ్చరించారు. గురువారం కోరంగి పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇతర జిల్లాల్లో ఎటువంటి నిబంధనలు ఉన్నాయో అవే నిబంధనలు ఈ ప్రాంతంలోని పోలీసులకూ వర్తిస్తాయని స్పష్టం చేశారు. మండలంలో కోడిపందాల బరులను ధ్వంసం చేసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కోడిపందాలపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. సంప్రదాయ సంక్రాంతి ఆటలను జిల్లా అంతా నిర్వహిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఎస్సై పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

### వైభవంగా వృక్ష నవగ్రహ యంత్ర ప్రతిష్ఠ



వృక్ష నవగ్రహ యంత్ర ప్రతిష్ఠ చేస్తున్న వేద పండితులు

తాళ్లరేవు: మండల పరిధిలోని పిల్లంక, కాజులూరు మండలం బ్రహ్మపురి గ్రామాల మధ్య శ్రీకాశీ అన్నపూర్ణేశ్వరీ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వృక్ష నవగ్రహ యంత్ర ప్రతిష్ఠాపన వైభవంగా జరిగింది. గురువారం ఆలయంలో కొలువైన శ్రీ, భూ సమేత వేంకటేశ్వరస్వామికి లక్షతులసి పూజ నిర్వహించారు. వేదపండితులు వేలూరి కాశిబాబు తదితర అర్చకులు లక్షతులసి దళాలతో పూజలు చేశారు. అనంతరం ఆలయం ప్రాంగణం చెంతన జంపన ప్రభాకరవర్మ ఇచ్చిన స్థలంలో నవగ్రహ వృక్ష యంత్రస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీ సాగి వీరభద్రరాజు (నాని బాబు), స్థలదాత జంపన ప్రభాకరవర్మ, కాకర్లపూడి కృష్ణంరాజు పాల్గొన్నారు.

### సీఐటీయూ కార్యకర్తల నిరసన



తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న సీఐటీయూ కార్యకర్తలు

ఉప్పలగుప్తం: రోడ్లపై రోడ్‌షోలు, ర్యాలీలు నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోను ఉపసంహరించుకోవాలని మండల సీఐటీయూ కార్యకర్తలు ఎమ్మార్వో కార్యాలయం వద్ద గురువారం నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ జె.వెంకటేశ్వరికి వినతి పత్రం అందించారు. మండల కార్యదర్శి జి.బేబి గంగారత్నం, జె.భద్రకాళి, డి.ధనలక్ష్మి, ఎస్.సుబ్బలక్ష్మి, పి.పరిపూర్ణ తదితరులు పాల్గొన్నారు.